క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని 4వ సచివాలయంలో, అలాగే దేవరాజుపల్లెలో గురువారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీడీఓ చలపతి బుధవారం వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు తెలిపారు.

నేడు చెన్నూరుకు..

చెన్నూరు : జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం చెన్నూరుకు రానున్నారని వైఎస్సార్ సీపీ నేతలు తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్టిఫికెట్లు పొందే లబ్ధిదారులు పాల్గొనాలని వారు తెలిపారు.

బీకేఎం జిల్లా అధ్యక్షుడిగా మహేశ్వరరెడ్డి

లింగాల : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా లింగాలకు చెందిన తేరా మహేశ్వరరెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.యల్లారెడ్డి నియామక పత్రం అందించారు.

ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లింగాల : స్థానిక ప్రభుత్వ ఐటీఐలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐటీఐ ప్రిన్సిపాల్ శాంతయ్య తెలిపారు. ఈనెల 31వ తేదీలోగా పదవ తరగతి పాసైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2023–24 సంవత్సరానికి మిగిలిన ఖాళీ సీట్లు భర్తీ కోసం రెండవ విడత ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీ చివరి తేదీ అని, తర్వాత ఆగస్టు 3వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే కౌన్సిలింగ్‌కు అభ్యర్థులు హాజరు కావలెనని ఆయన తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ఎర్రగుంట్ల : మండలంలోని మేకలబాలాయపల్లెకు చెందిన లక్ష్మీనరసయ్య, రాముడు మరి కొందరు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు.

ఉచిత కంది విత్తనాల పంపిణీ

ముద్దనూరు : పప్పుదినుసుల ప్రోత్సాహం కింద రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కొలవలి రైతు భరోసా కేంద్రంలో ఉచితంగా 60 మంది రైతులకు ఎల్ ఆర్‌జీ–52 రకం కంది విత్తనాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు దుర్వినియోగం చేయకుండా పంట విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని ఏఓ సూచించారు.

ఎర్రగుంట్ల సీఐగా ఈశ్వరయ్య



ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ సీఐగా కే ఈశ్వరయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ వీఆర్ నుంచి ఎర్రగుంట్లకు బదిలీ అయ్యారు.

ఆర్థిక సాయం

ఎర్రగుంట్ల : మండలంలోని కదిరివారిపల్లెకు చెందిన చిన్నపుల్లయ్య మనవరాలికి దెబ్బ తగలి ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి కదిరివారిపల్లె గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



విద్యార్థులకు నగదును అందజేస్తున్న మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కొలుముల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిలో మండలస్థాయిలో ప్రథమ స్థాయిలో రాణించిన విద్యార్థులకు సర్వత్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సర్వత్ర ఫౌండేషన్ సభ్యులు సందీప్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ డీబీసీడబ్ల్యూఓను నియమించాలి

కడప ఎడ్యుకేషన్ : జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖకు రెగ్యులర్ డీబీసీడబ్ల్యూఓను నియమించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని ఆర్‌ఎస్‌వైఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు రెగ్యులర్ అధికారి లేడు.

సేవకు సలాం



తోటలో పనిచేసుకుంటున్నా..



తమలపాకు తోటలో కూలీగా పనిచేస్తున్న చెన్నంశెట్టి శంకరయ్య అనే లబ్ధిదారునికి పింఛన్ అందజేస్తున్న ఈ వలంటీర్ పేరు కత్తి సుబ్బరాయుడు. చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె పంచాయతీలో వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. ఉదయం లేచింది మొదలు రాత్రయ్యే వరకు తన పరిధిలోని లబ్ధిదారులకు అవసరమైన సేవలు అందించడంలో ముందుంటాడు. అంతేకాదు కరోనా కష్టకాలంలో పలకరించేందుకు బంధువులు కూడా ముందుకురాని సమయంలో నేనున్నానంటూ ధైర్యంగా సేవలందించాడు. లాక్‌డౌన్‌తో ఇళ్లకే పరిమితమైన ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేశాడు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం విధులు నిర్వహిస్తున్న వలంటీర్‌ను ఆ ప్రాంత ప్రజలు శభాష్ అంటూ ప్రశంసిస్తున్నారు. – చింతకొమ్మదిన్నె

వలంటీర్లు మా ఆత్మబంధువులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ అందరికీ ఎంతో మేలు చేకూరుస్తోంది. వలంటీర్లు మా ఆత్మబంధువుల్లా సాయం అందిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం మాకు అందుతోందంటే అందుకు వలంటీర్ల కృషి ప్రత్యేకం. నేను తోటలో ఉన్నా కూడా తెల్లవారుజామునే వెతుక్కుంటూ వచ్చి మరీ పింఛన్ ఇచ్చి వెళుతున్నాడు. వారి సేవలను ఎప్పటికీ మరిచిపోలేం. – **చెన్నంశెట్టి శంకరయ్య, లబ్ధిదారుడు**

ఆసుపత్రిలో ఉన్నా..



నాపేరు యామవరం రంగమ్మ.. మాది ముద్దనూరు. నేను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రొద్దుటూరులోని ఆస్పత్రిలో కదలలేని స్థితిలో చికిత్స చేయించుకుంటున్నాను. పెన్షన్ వస్తుందో రాదో అనుకునేదాన్ని.. అయితే మా వలంటీరు మాధవి ఆస్పత్రికి వచ్చి పెన్షన్ అందజేయడంతో నేను ఆశ్చర్యపోయాను. నిజంగా పెన్షన్ వస్తుందని అనుకోలేదు. వలంటీర్లను నియమించిన జగన్ సార్ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నాను.

వలంటీర్ వల్లే వైఎస్సార్ బీమా వచ్చింది..



నాపేరు సుహాసిని.. మాది జమ్మలమడుగులోని 12వ వార్డులో ఉన్న ఎత్తపువారి కాలనీ. మాది పేద కుటుంబం. భర్త కుళాయిస్వామి మరణించటంతో నాకు ఆర్థికంగా ఇబ్బంది ఉండేది. అయితే మా వలంటీర్ శశి మాధురి వైఎస్సార్ బీమా చేయించి ఉండటంతో నాకు లక్ష రూపాయలు వచ్చింది. ఒక్కరూపాయి కూడా ఖర్చులేకుండా, కార్యాలయాల చుట్టు తిరగకుండా రావడంతో నాకు ఎంతో సంతోషంగాఉంది. వలంటీర్ మాకు ఇలాగా ఉపయోగపడటానికి సహకరించిన జగనన్నకు మేము ఎప్పుడూ రుణపడి ఉంటాం. వలంటీర్ల వ్యవస్థను ఎవ్వరూ కూడా తప్పుపట్టకూడదు. వారిని ప్రోత్సహించాలి.

అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలి



రాణితోపులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు

పులివెందుల : పులివెందులలో అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలోపు పూర్తయ్యేలా చూడాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రాణితోపు, గరండాల్ వంక, పాత కూరగాయల మార్కెట్‌లో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించి మాట్లాడారు. పులివెందుల మోడల్ టౌన్ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపనులకు భూమి పూజ



బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండలంలోని ఓబుల్‌రెడ్డిపల్లె వద్ద రూ.57లక్షలతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కురిసిన వానలకు వాగులో ఇద్దరు వ్యక్తులు చిక్కుకొని కొన ఊపిరితో బయట పడటం జరిగిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామంలో పర్యటించినప్పుడు వాగుకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పనుల్లో నాణ్యత పాటించడంతో పాటు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ వీరయ్యకు ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచు విజయరాముడు, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, సివిల్ సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, గంగాధర, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి



ఎరువులను తనిఖీ చేస్తున్న ఏడీఏ నాగరాజు

పెండ్లిమర్రి : ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే దుకాణాదారులు రైతులకు ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని బద్వేల్ డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ నాగరాజు తెలిపారు. బుధవారం మండలంలోని వెల్లటూరులో ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉన్న స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలన్నారు. ఎరువుల అమ్మకం ఈపాసు మిషన్ ద్వారా అమ్మకాలు జరపాలన్నారు. కార్యక్రమంలో ఏఓ బ్లెస్సీ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న సంభవ్ ఫౌండేషన్ ప్రతినిధులు

వేంపల్లె : విద్యార్థులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని సంభవ్ ఫౌండేషన్ ట్రైనర్ ఆర్.బాల పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ చిరునవ్వు కార్యక్రమాన్ని సంభవ్ ఫౌండేషన్ ద్వారా స్థానిక రాజీవ్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా 21 రోజులకు సరిపడా పేస్ట్, బ్రష్ వంటి కిట్లను వారు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు పంటి, నోటి వంటి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, సంగమేశ్వరరెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా సక్రమంగా జరగాలి



మాట్లాడుతున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : కడప నగరంలో తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్ ఆదేశించారు. బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో ఫిట్టర్లు, వీధి దీపాల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద నిర్మిస్తున్న పైపులైన్లు, పాండ్‌స్టోరేజ్ కెపాసిటీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు కావలసిన పరికరాలను తెలియజేయాలన్నారు. నీటి సరఫరా చేయు క్రమంలో ఆర్సీ టెస్ట్ రిపోర్టు ప్రతిరోజూ తెలియజేయాలని, బోరు వాటర్‌ను క్లోరినేషన్ చేసి ఆర్సీ 0.2 రిపోర్టు వచ్చేలా చూడాలన్నారు. మున్సిపల్ స్టేడియం వద్దనున్న ఎల్ఎస్ఆర్ ట్యాంకు నుంచి ఇంటర్ కనెక్షన్ ఇచ్చి ప్రజలకు నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాలకు సంబంధించి ఫేస్, సీసీఎంఎస్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ రత్నాలరాజు, ఈఈ నారాయణస్వామి, పబ్లిక్ హెల్త్ ఈఈ చెన్నకేశవరెడ్డి, డీఈలు వేణుగోపాల్, రాజేష్, కరిముల్లాఖాన్, అబిద్ హుస్సేన్, ఏఈలు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

నేడు కలమల్ల గ్రామంలో జగనన్న సురక్ష

ఎర్రగుంట్ల : మండలంలోని కలమల్ల గ్రామ సచివాలయం–2లో గురువారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారని మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి బుధవారం తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

వేంపల్లె : వేంపల్లె గండి రోడ్డులోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో బుధవారం వైఎస్సార్‌సీపీ చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం వైఎస్ కొండారెడ్డి అభిమానులు కేక్ కట్ చేశారు.

జగన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ లబ్ధి

ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి



జమ్మలమడుగు : లబ్ధిదారులకు పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వీఎన్‌పల్లెలో పత్రాలను ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

జమ్మలమడుగు : అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ జగనన్న సురక్షతో లబ్ధిపొందుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎత్తపువారికాలనీలోని 11, 12 వార్డుల సచివాలయ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సచివాలయ పరిధిలో మొత్తం 1292 ఇళ్లు ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం మంజూరు చేశారన్నారు. 45 సంవత్సరాలు దాటిన ప్రతి అక్కా చెల్లెమ్మలకు రూ.18,750 వారి ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఈ వార్డుల్లో 200 పింఛన్ దారులు ఉంటే మన ప్రభుత్వంలో 408 రెట్టింపు పింఛన్లు ఇస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు మహిళలకు రుణాలు మాఫీ చేస్తామన్నాడు. ఆతర్వాత డ్వాక్రా సంఘాలలో ఉన్న ఒక్క మహిళకు కూడా రుణమాఫీ కాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు మూడు దశలుగా రుణ మాఫీ చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులు తాము అన్ని పథకాలు ఇస్తాం అంటూ అసత్యప్రచారం చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోచిరెడ్డి, వైస్ చైర్మన్ సింగరయ్య, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్బల్ శ్రీను, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీటీ వేణుగోపాల్, అడ్మిన్ ప్రవీన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తి శ్రీనివాసులురెడ్డి చౌడయ్య, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని షాదీఖానాలో 10, 11, 12, 13 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడి అనంతరం వివిధ రకాల సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. అనంతరం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన కొన్ని సమస్యలను ఆయన పరిష్కరించారు. అలాగే పట్టణంలో ఉన్న షాదీఖానాకు ప్రహరీ నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరయ్యాని ఆయన తెలిపారు. అలాగే షాదీఖానాలో ఫ్యాన్‌లకు, పెయింట్‌కు ఇతర వాటికి రూ.1.50 లక్షల వరకు తన స్వంత నిధులు కేటాయిస్తామని తెలిపారు. గత పాలనలో ఆదినారాయణరెడ్డి ఎర్రగుంట్లను మున్సిపాలిటీని చేసి ప్రజలపై పన్నుల భారం మోపారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు రామాంజనేయులు, పెన్నారషీద్, మహమ్మద్ గౌస్, యూసోబ కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : పట్టణంలోని వెంకటాపురం వార్డు సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు హాజరై ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరించారు. జయమ్మ కాలనీలో అధునాతన సాంకేతిక పరికరాలు కలిగిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భాకరాపురంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు 700 పలు కుల, ఆదాయ, వివాహ, జనన తదితర సర్టిఫికెట్లను అందించారు. వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కలిప్తిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గండి రాము, రాజశేఖర్, పార్నపల్లె కిశోర్, డిప్యూటీ తహసీల్దార్ వీరశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని కసనూరు గ్రామ సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నాగ లింగాచారి పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ రకాలైన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రమణమ్మ, ప్రహ్లాదరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీటీ వెంకటరెడ్డి, ఆర్ఐ షేక్షా, పంచాయతీ సెక్రటరీ అరుణ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని వెలిదండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జునరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ వెలిదండ్ల, కర్ణపాపాయపల్లె గ్రామాల్లో వలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించగా 148 అర్జీలు వచ్చాయన్నారు. వీటిలో 129ని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ త్రిభువన్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీడీ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ ప్రసాద్, ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు నాగేశ్వలరెడ్డి, భాస్కర్‌రెడ్డి, విశ్వరూప జనార్ధన్‌రెడ్డి, కేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని పెద్దజూటూరు గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డిలు పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్వే చేసి పూర్తిస్థాయిలో ప్రజలకు పథకాలను అందిస్తున్నామన్నారు. అనంతరం వారు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామలక్షుమ్మ, రామాంజనేయరెడ్డి, ఎంపీటీసీ గీతాంజలి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, విజయభాస్కర్‌రెడ్డి, చలమారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలోని 2వ వార్డు, సంబటూరు సచివాలయాల్లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష క్యార్యక్రమాల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సర్టిఫికెట్లను ఉచితంగా అందజేసి మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష.. కార్యక్రమాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి పుట్టికొచ్చిన వినూత్న ఆలోచనలేనన్నారు. దాదాపు 15ఏళ్ల పాలనలో ఒక్క మంచి పథకం కూడా చంద్రబాబు ప్రవేశపెట్టలేదన్నారు. 2019 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ పై ప్రజలకు కేవలం నమ్మకం, విశ్వాసం మాత్రమే ఉండేదని, ఇపుడు ఆయన పాలన తీరు కూడా చూసారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగనన్నను తిరిగి సీఎంగా చేస్తారన్నారు. ఏపీపీఎస్‌సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ సంబటూరు గ్రామాన్ని ఎమ్మెల్యే అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, మార్పురి మేరి, మహ్మద్ సాదిక్, కొండారెడ్డి, హిదాయత్, ఇర్ఫాన్, నిఖిల్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, ఏడీఏ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, తహసీల్దార్ సరస్వతి, కమిషనర్ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, గృహ సారధులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక ఒకటవ గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులు రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఒకటవ సచివాలయం పరిధిలో 1452 కుటుంబాలకు రూ.36 కోట్లను వివిధ పథకాల రూపంలో అందించామన్నారు. అనంతరం లబ్ధిదారులకు 11 రకాల 935 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పఠాన్ అలీఖాన్, ఎంపీడీఓ గంగనపల్లి సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ టౌన్ ఇంచార్జి ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్ రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ వారిస్, సర్పంచ్‌లు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, తుంగా చంద్రశేఖర్‌యాదవ్, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, జేసీఎస్ టౌన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, ఎర్రసాని మోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్ర ఓబులరెడ్డి(బాబు), ఉపసర్పంచ్ జుమన్, వైఎస్సార్‌సీపీ నాయకుల అధికారులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గ అగ్రహారం, ఇప్పెంట పరిధిలోని సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ పీ నరేన్‌రామాంజులురెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలు ఉచితంగా జగనన్న సురక్ష ద్వారా పరిష్కారమవుతున్నాయన్నారు. అనంతరం ఆయన వివిధ లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నారే నాగరాజు, యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్‌రెడ్డి, పల్లా పెంచలరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, బీసీసెల్ నాయకుడు వేణుగోపాల్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు, చిన్న సుబ్బరాయుడు, పెద్ద సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన, వీరపునాయునిపల్లె సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డుల్లో ఉద్యోగస్తులు ఉండటంవలన ధృవీకరణ పత్రాలు సకాలంలో అందకపోవడంతో సంక్షేమ పథకాలు అందేవి కావన్నారు. అటువంటి సమస్యలకు పరిష్కారమార్గం చూపేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లేకపోతే చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులను ఆయన హెచ్చరించారు. అర్హులను గుర్తించి వారికి ఇంటివద్దకే సంక్షమ పథకాలు అందించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం వీరపునాయునిపల్లె సచివాలయ పరిధిలో 197 మందికి, అలిదెన సచివాలయ పరిధిలో 125 మందికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, జగనన్న సురక్ష పరిశీలకుడు హిదాయతుల్లా, సర్పంచు మణికంట, మాజీ సర్పంచులు రవీంద్రనాథ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఎంపీటీసీలు రాఘవయాదవ్, రామాంజనేయరెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తదితరులు



వేములలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీలు



సీకేదిన్నెలో ప్రజలకు పత్రాలను అందజేస్తున్న జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి